# రేగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





అశ్వాపురం: ఇంటింటి ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు, సారపాక: ఇరవెండిలో సర్పంచ్,మాజీ ఎంపీటీసీ, నాయకులు, మణుగూరులో బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు టౌన్, అక్టోబర్ 29: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను, ప్రభుత్వ విప్, పినపాక నియోజక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును భారీ మెజార్టీతో గెలిపించాలని మణుగూరు బూత్ కోఆర్డినేటర్ కుర్రి నాగేశ్వరావు, నాయకుడు వట్టం రాంబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల, మున్సిపాలిటి పరిధిలోని రాజీవ్ గాంధీనగర్, అశోక్‌నగర్, మెయిన్ రోడ్, టెకుచెట్ల బజర్ గ్రామాల్లో పార్టీ బూత్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టం రాంబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందన్నారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కాంతారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బూత్ ఇన్‌చార్జి పిన్నమనేని హెమంతరావు, కమ్మపాటి శ్రీను, కంబంపాటి ఉపేంద్ర, చామంతుల తులసి, మడకం పద్మ, రాంబ్రహ్మం, దుర్గా మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో..**

అశ్వాపురం, అక్టోబర్ 29: ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు విజయం కోసం అశ్వాపురంలోని 155వ బూత్ ఇన్‌చార్జి షేక్ నయీమ్ ఆధ్వర్యంలో గడపగడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి రేగాను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అశ్వాపురం ముస్లిం మైనార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సయ్యద్ యాకూబ్‌అలీ, ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ సత్తార్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమర్, కార్యదర్శులు షేక్ అబ్దుల్ అజీజ్, షేక్ అబ్దుల్ వహీద్, షేక్ అబ్దుల్ నజీమ్, షేక్ సాదిక్‌పాషా పాల్గొన్నారు.

**ఆనందపురం గ్రామంలో..**

అశ్వాపురం, అక్టోబర్ 29: రేగా గెలుపే లక్ష్యంగా బూత్ కోఆర్డినేటర్లు, 100 ఓటర్ల ఇన్‌చార్జిలు పనిచేయాలని బీఆర్ఎస్ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు. ఆదివారం ఆనందపురం గ్రామంలో బూత్ కోఆర్డినేటర్లు, 100 ఓటర్ల ఇన్‌చార్జిలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, ఏనుగుల సత్యనారాయణ, నక్కనబోయిన పాపారావు, మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, కాట్రాజు కొండల్, కడారి శ్రీను, ఊస ఇందు, మందడి లక్ష్మణ్, మౌనిక, శ్రీను, మానిక ఉప్పలయ్య, కమటం వెంకటేశ్వర్లు, జనక నాగయ్య పాల్గొన్నారు.



ఆళ్లపల్లి: మర్కోడు గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు

**ఇరవెండిలో..**

సారపాక, అక్టోబర్ 29: ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీ ఆధ్వర్యంలో సర్పంచ్ కొర్సా లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో 186వ పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్లను కలుసుకుని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, మ్యానిఫెస్టో అంశాలు, నియోజకవర్గంలో రేగా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి రేగాకు ఓటేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా సారపాక, తాళ్లగొమ్మూరు, కోయగూడెం గ్రామాల్లో నాయకులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీశ్, నాయకులు కొనకంచి శ్రీను, గుల్‌మహ్మద్, బాలి శ్రీహరి, బెజ్జంకి కనకాచారి, తిరుపతి ఏసోబు, బానోతు శ్రీను, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, ఖాదర్, కోటమర్తి వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు పూర్ణ, లక్ష్మి చైతన్యరెడ్డి పాల్గొన్నారు.

**బయ్యారంలో..**

పినపాక, అక్టోబర్ 29: పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని బయ్యారంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి కాంతారావును గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ముక్కు వెంకటేశ్వరరెడ్డి, నాసర్ రెడ్డి, వెన్న కాసిరెడ్డి, యక్కంటి కృష్ణారెడ్డి, ఆంజనేయులు, సుబ్బారెడ్డి, అంకిరెడ్డి పాల్గొన్నారు.

**కరకగూడెంలో..**

కరకగూడెం, అక్టోబర్ 29: మండలంలోని చోప్పల, కరకగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రావుల సోమయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి రేగా కాంతారావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, ప్రశాంత్, సమ్మయ్య, నారాయణ, వెంకట్, నర్సింహారావు, ముసలయ్య, సారయ్య, హరికృష్ణ, రామ్మూర్తి పాల్గొన్నారు.

**మర్కోడు గ్రామంలో..**

ఆళ్లపల్లి, అక్టోబర్ 29: రేగా కాంతారావు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నర్సింహారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మర్కోడు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ వాల్ పోస్టర్లను అంటించారు. సీఎం కేసీఆర్, రేగా కాంతారాలను ముడోసారి భారీ మోజారిటితో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటేశ్, రాంబాబు, బాబు, సాంబయ్య, సత్యం, సతీశ్, రవి, నరేశ్, రాము, సమ్మయ్య పాల్గొన్నారు.





పినపాక: బయ్యారంలో ప్రచారం చేస్తున్న నాయకులు, కరకగూడెం: చోప్పలలో ప్రచారం చేస్తున్న నాయకులు, మణుగూరులో...

## బీఆర్ఎస్ హయాంలోనే సర్వమతాలకు సముచిత స్థానం: రేగా



కల్వరి మార్గం గ్లోరియస్ చర్చిలో రేగాను ఆశీర్వదిస్తున్న పాస్టర్

సారపాక, అక్టోబర్ 29: సర్వమతాలకు బీఆర్ఎస్ హయాంలోనే సముచిత స్థానం దక్కిందని, అన్నిమతాలను గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం మండలంలోని తాళ్లగొమ్మూరులో కల్వరిమార్గం గ్లోరియస్ చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని మతాలకు సరైన ప్రాధాన్యత ఇచ్చి అందరినీ గౌరవించిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. నేటికాలంలో క్రీస్తుబోధనలు ఆచరణీయమని..శత్రువునైనా క్షమించే గొప్ప గుణం ఉండాలని క్రీస్తు బోధించారని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం చర్చి పాస్టర్ రేగాకు శాలువా కప్పి సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీశ్, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, కామిరెడ్డి రామకొండారెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, బెజ్జంకి కనకాచారి, తిరుపతి ఏసోబు, బానోతు శ్రీను, సానికొమ్ము శంకర్‌రెడ్డి, జక్కం సర్వేశ్వరరావు, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, కోటమర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గుండాలలో పోలీస్ కవాతు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ రవీందర్

గుండాల, అక్టోబర్ 29: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి విధ్వాంస ఘటనలు జరగకుండా ప్రజలకు మనోధైర్యం కల్పించడంలో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యలో ఆదివారం గుండాల సీఐ రవీందర్, పోలీస్‌లు పురవీధుల్లో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వజ్రాయుధమని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని పోలింగ్ శాతం పెంచాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్సై కిన్నెర రాజశేఖర్, సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రేతలపై కేసు నమోదు

సారపాక, అక్టోబర్ 29: సారపాకలో నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. సారపాక ప్రధాన సెంటర్‌లో నాటుసారా విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి ఆంధ్రాలోని ఏటపాక మండలం పిచ్చుకలపాడుకు చెందిన ఇద్దరు మహిళలు నాటుసారా విక్రయిస్తుండగా ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళలపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో పోలీసు సిబ్బంది దుర్గారావు పాల్గొన్నారు.

## 1న సంకష్ట హర గణపతి వ్రతం

దమ్మపేట రూరల్, అక్టోబర్ 29: నవంబర్ 1వ తేదీన సంకష్ట హర గణపతి వ్రతం నిర్వహించనున్నట్లు దమ్మపేటలోని పురాతన అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. సంకష్ట హర చతుర్థిని పురస్కరించుకుని కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు కమిటీ పేర్కొంది. వ్రతంలో పాల్గొనదల్చిన వారి కమిటీని, ఆలయ పురోహితులను సంప్రదించాలని సూచించింది.

## ఎన్నికల్లో 'సోషల్ మీడియా' సత్తా చాటాలి: రేగా

మణుగూరు టౌన్, అక్టోబర్ 29: నెల రోజులు ఇక యుద్ధమేనని, బీఆర్ఎస్ సోషల్ మీడియా యుద్ధం చేయాలని, అనవసరపు పోస్టులు మాని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పైనే ఫోకస్ చేయాలని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన మణుగూరు మండల, పట్టణ సోషల్ మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. ఈ 30 రోజులు రేగన్న గెలుపు కోసమే 'మా ఆరాటం...మా పోరాటం' సోషల్ మీడియా ప్రచారంలో నేటి నుంచి ఒకపై యుద్ధమే అన్న ప్రతిజ్ఞను సోషల్ మీడియా సభ్యులతో చేయించారు. ఈ ఎన్నికల్లో అభివృద్ధికి కపట నాటకానికి మధ్య జరుగుతున్నయన్నారు. మూడో సారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ రావడం ఖాయమని, పినపాక అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామన్నారు. తొలుత 66వ బూత్ స్థాయిలో సోషల్ మీడియా కమిటీ ఎంపిక చేశారు. మణుగూరు టౌన్ సమన్వయ కర్తలుగా తాళ్లపల్లి నాగరాజు, బానోత్ పుష్పలత, రూరల్ డేగల సంపత్ కుమార్, చెలికాని రామృకష్ణను నియమించారు. సమావేశం లో పినపాక నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు యాంపాటి సందీప్ రెడ్డి, కర్నె మురళీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మట్టపల్లి సాగర్, నాయకులు కాట్రగడ్డ, మారోజు రమేశ్, సోషల్ మీడియా వారియర్స్ గుంట ఏషవ్, పాయం నామా నర్సింహ, గుంటక ప్రవీణ్, పిల్లి అఖిల్‌కుమార్, సిరికొండ సంగీత్, ఎస్‌కె బాజీ, బానోత్ అనూష, మెగరం యువరాజు, తోటమళ్ల శివశంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు